# నాకు నచ్చిన నా కథ

నేను ఉద్యోగరీత్యా అనేక పల్లెలూ పట్నాలూ తిరిగి, 1970 లో విశాఖ పట్నం వచ్చేశాను. ఈ వూరి మహత్తేమిటోగాని ఇక్కణ్ణించి మరేవూరికీ బదిలీమీద వెళ్ళాలనిపించలేదు. ఇప్పటిదాకా వెళ్ళలేదు; ఇంక వెళ్ళను కూడా.

ఇక్కడికొచ్చేదాకా నేను చూసిన స్థలాలూ కలుసుకున్న మనుషులూ వేరు. ఇక్కడికొచ్చేక కలిసినవాళ్ళు వేరు. నాకేదో స్టేటస్ పెరగడంవల్ల ఇలా జరగలేదు. పెద్ద పెద్ద సిటీల్లో పోష్ మనుషులు నాలాంటి మధ్యతరగతి మనుషులకి ఎంత దూరంగానైనా ఉండగలరు. కాని ఎదుగుతూ వున్న ఈ చిన్న సిటీలో నాకన్నా అనేక శతసహస్రాల రెట్లు గొప్పవాళ్ళు నా పరిశీలనా పరిధి నుంచి ఎక్కువ దూరం వెళ్ళే అవకాశాన్ని కలిగి లేరు.

ఆ విధంగా సంగీత కచేరీల్లోనూ ఆర్ట్ ఎగ్జిబిషన్లలోనూ థియేటర్లలోనూ నేను అతి సన్నిహితంగా పరిశీలించిన ఒక సమాజంలోని కొన్ని స్వభావాలను ఆధారం చేసుకుని రాసిన కథ యిది. పడమటిగాలి అంటే నా ఉద్దేశం పాశ్చాత్య సంస్కృతి అని. ఈ టైటిల్ కూడా చిరంజీవి నగ్నముని 'తూర్పు గాలి'ని చూసేక నాకు తట్టింది. అతని తూర్పు 'చైనా', అతని "తూర్పుగాలి" విప్లవ ఛాయ.

ఈ కారణాలవల్ల నా ఈ కథ నా కిష్టం.

నా కథల్లో రెండే రెండు హిందీలోకి తర్జుమా అయ్యేయి. నేనూ ఇంకో అతనూ కలిసి రాసిన కథ వొకటి కన్నడంలోకి తర్జుమా అయింది. అయితే ఈ కథ మాత్రం హిందీలోకి కన్నడంలోకి కూడా అనువాదితమైంది.

ఈ కథ తొలిసారిగా 1972లో జ్యోతి దీపావళి సంచికలో ప్రచురితమైంది.

# పడమటిగాలి

సాయంకాలం ఆరవుతూంది. పడమటిగాలి తాకిడి ఇంకా తగ్గలేదు. కందిపోతున్న బుగ్గలమీద నాలుగు నిమిషాల కోసారి 'హాటీకురా' పౌడరద్దిన మెత్తని రుమాలుతో సేదదీర్చుకుంటూ ఊరికి పడమరగా వున్న కనకసుందరం గారి బంగళాకి నడిచాను మైలున్నర. ఎదురెండ; ఎదురుగాలి, చిరాగ్గా వుంది.

కాంపౌండు గేటుదగ్గిరే నా గుండెలో నిరుత్సాహం దూరింది. పోర్టికోలో గాని షెడ్లోగాని కారు లేదు.

మీనాక్షమ్మగారు లేరన్నమాట........

గేటు దాటి లోపలి కెళ్ళాను. పోర్టికో దగ్గిర మెట్లమీద కూచుని అనసూయమ్మ ఇన్లాండు కవరు రాస్తోంది. నా అలికిడికి ఆమె ఉత్తరం మడిచేసి లేచి నిలబడింది.

"అమ్మగారు లేరు."

"ఎక్కడికెళ్ళేరు?" అనడుగుతూ తలుపు వేపు చూసేను. దగ్గిరగా నొక్కుంది. పైనున్న అద్దాల్లోంచి కనబడుతున్న విశాలమైన హాలు బావురుమంటోంది.

"తెలవదండి."

"ఒక్కరే వెళ్ళారా?"

"ఆంజినేయులుగార్తో వెళ్ళారండి."

ఆంజనేయులుగారు లయన్స్ క్లబ్ మెంబరు. పెద్ద సర్కిల్ వుంది. బిజినెస్ మాగ్నెట్.

"ఎప్పుడొస్తారు?"

"తెలవదండి" అనసూయమ్మ నవ్వింది. నా ప్రశ్న తెలివితక్కువ ప్రశ్నలా దాని కనిపించుంటుంది. ఆంజనేయులుగారితో వెళితే ఎప్పుడొస్తారో ఎవరూ చెప్పలేరు. అయినా అలా అనడానికి వీలేదు.

"నే నొస్తానని తెలుసే; ఎందుకు వెళ్ళిపోయారు చెప్మా!" అన్నాను.

అది నన్ను నేనే వేసుకున్న ప్రశ్న.

అందుకే నన్నట్టుగా అనసూయమ్మ మాట్లాడలేదు. ఆంజనేయులుగారొచ్చి ఏదో ప్రోగ్రాం ఫిక్సప్ చేస్తే "ఎందుకు" అన్న ప్రశ్న వెయ్యకుండా

# నాకు నచ్చిన నా కథ

నేను ఉద్యోగరీత్యా అనేక పల్లెలూ పట్నాలూ తిరిగి, 1970 లో విశాఖ పట్నం వచ్చేశాను. ఈ వూరి మహత్తేమిటోగాని ఇక్కణ్ణించి మరేవూరికీ బదిలీమీద వెళ్ళాలనిపించలేదు. ఇప్పటిదాకా వెళ్ళలేదు; ఇంక వెళ్ళను కూడా.

ఇక్కడికొచ్చేదాకా నేను చూసిన స్థలాలూ కలుసుకున్న మనుషులూ వేరు. ఇక్కడికొచ్చేక కలసినవాళ్ళు వేరు. నాకేదో స్టేటస్ పెరగడంవల్ల ఇలా జరగలేదు. పెద్ద పెద్ద సిటీల్లో పోష్ మనుషులు నాలాంటి మధ్యతరగతి మనుషులకి ఎంత దూరంగానైనా ఉండగలరు. కాని ఎదుగుతూ వున్న ఈ చిన్న సిటీలో నాకన్నా అనేక శతసహస్రాల రెట్లు గొప్పవాళ్ళు నా పరిశీలనా పరిథి నుంచి ఎక్కువ దూరం వెళ్ళే అవకాశాన్ని కలిగి లేరు.

ఆ విధంగా సంగీత కచేరీల్లోనూ ఆర్ట్ ఎగ్జిబిషన్లలోనూ థియేటర్లలోనూ నేను అతి సన్నిహితంగా పరిశీలించిన ఒక సమాజంలోని కొన్ని స్వభావాలను ఆధారం చేసుకుని రాసిన కథ యిది. పడమటిగాలి అంటే నా ఉద్దేశం పాశ్చాత్య సంస్కృతి అని. ఈ టైటిల్ కూడా చిరంజీవి నగ్నముని 'తూర్పు గాలి'ని చూసేక నాకు తట్టింది. అతని తూర్పు 'చైనా', అతని "తూర్పుగాలి" విప్లవ ఛాయ.

ఈ కారణాలవల్ల నా ఈ కథ నా కిష్టం.

నా కథల్లో రెండే రెండు హిందీలోకి తర్జుమా అయ్యేయి. నేనూ ఇంకో అతనూ కలిసి రాసిన కథ వొకటి కన్నడంలోకి తర్జుమా అయింది. అయితే ఈ కథ మాత్రం హిందీలోకీ కన్నడంలోకీ కూడా అనువాదితమైంది.

ఈ కథ తొలిసారిగా 1972 లో జ్యోతి దీపావళి సంచికలో ప్రచురితమైంది.

# పడమటిగాలి

సాయంకాలం ఆరవుతూంది. పడమటిగాలి తాకిడి ఇంకా తగ్గలేదు. కందిపోతున్న బుగ్గలమీద నాలుగు నిమిషాల కోసారి 'హాటికురా' పౌడరద్దిన మెత్తని రుమాలుతో సేదదీర్చుకుంటూ ఊరికి పడమరగా వున్న కనకసుందరం గారి బంగళాకి నడిచాను మైలున్నర. ఎదురెండ; ఎదురుగాలి, చిరాగ్గా వుంది.

కాంపౌండు గేటుదగ్గిరే నా గుండెలో నిరుత్సాహం దూరింది. పోర్టికోలో గాని షెడ్లోగాని కారు లేదు.

మీనాక్షమ్మగారు లేరన్నమాట........

గేటు దాటి లోపలి కెళ్ళాను. పోర్టికో దగ్గిర మెట్లమీద కూచుని అనసూయమ్మ ఇన్లాండు కవరు రాస్తోంది. నా అలికిడికి ఆమె ఉత్తరం మడిచేసి లేచి నిలబడింది.

"అమ్మగారు లేరు."

"ఎక్కడికెళ్ళేరు?" అనడుగుతూ తలుపు వేపు చూసేను. దగ్గిరిగా నొక్కుంది. పైనున్న అద్దాల్లోంచి కనబడుతున్న విశాలమైన హాలు బావురు మంటోంది.

"తెలవదండి."

"ఒక్కరే వెళ్ళారా?"

"అంజినేయులుగార్తో వెళ్ళారండి."

అంజనేయులుగారు లయన్స్ క్లబ్ మెంబరు. పెద్ద సర్కిల్ వుంది. బిజినెస్ మాగ్నేట్.

"ఎప్పుడొస్తారు?"

"తెలవదండి" అనసూయమ్మ నవ్వింది. నా ప్రశ్న తెలివితక్కువ ప్రశ్నలా దాని కనిపించుంటుంది. అంజనేయులుగారితో వెళితే ఎప్పుడొస్తారో ఎవరూ చెప్పలేరు. అయినా అలా అనడానికి వీలేదు.

"నే నొస్తానని తెలుసే; ఎందుకు వెళ్ళిపోయారు చెప్మా?" అన్నాను.

అది నన్ను నేనే వేసుకున్న ప్రశ్న.

అందుకే నన్నట్టుగా అనసూయమ్మ మాట్లాడలేదు. అంజనేయులు గారొచ్చి ఏదో ప్రోగ్రాం ఫిక్సప్ చేస్తే "ఎందుకు" అన్న ప్రశ్న వెయ్యకుండా

బయల్దేరుతారు, మీనాక్షమ్మగారు. ఆ సంగతి తెలిసికూడా అనసూయమ్మ మాట్లాడకపోయి వుండొచ్చు.

"నే నొస్తే చెప్పమని ఏమైనా చెప్పేరా?"

"లేదండి."

చెప్పి వుండరు. కనీసం "ఆ బాబొస్తే కూర్చోబెట్టు" మనైనా చెప్పి వుండరు. అసలు అనసూయమ్మతో మాట్లాడ్డానికే తీరుబాటుండదు ఆవిడికి; అంజనేయులుగారొస్తే.

"సరే, ఒచ్చేక; నే నొచ్చి వెళ్ళేనని చెప్పు!" అని వెనక్కి తిరిగాను.

పడమటిగాలి వేడికంటే తీక్షణమైన బాధేదో కలిగింది. రాకపోయుంటే బాగుండేది. కాని రాకుండా యెలా వుండగలను?

"ఆరు గంటలకి రండి. అప్పుడైతే యెవరూ వుండరు." అన్నారావిడ. "మీతో ప్రోగ్రాం ఇంట్లో యెవరూ లేనప్పుడు పెట్టుకుంటే బావుంటుంది. మా పూర్ణ వుంటే మిమ్మల్ని మాక్ చేస్తుంది. ఆరింటికి అది ఆర్ట్ స్కూల్ కెళ్ళిపోతుంది. నే నొక్కదాన్నే వుంటా నింట్లో" అని వివరంగానూ చెప్పేరు మీనాక్షమ్మగారు.

బోలెడు ఆశలతో వొచ్చాను. నన్ను రమ్మని ఆవిడ ఎక్కడికో వెళ్ళిపోయారు.... "తెలవదండి" అనుకుంటూ ఈ అనసూయమ్మ వొకతి—

వెనక్కి వెళ్ళాలని లేదు. మీనాక్షమ్మగారు బహుశా త్వరగా వచ్చేస్తారనీ ఆవిడకోసం కొంతసేపు హాల్లో వెయిట్‌చెయ్య వచ్చునీ అనిపిస్తోంది! వేచిటీ అయితేనేం, అది నా కంట్రోల్లో లేదు. అదీ ఆవిడ చుట్టూనే తిరుగుతోంది. హాల్లో టెలిఫోనుంటుంది. అంజనేయులుగారింట్లో టెలిఫోనుంది. ఫోన్ చేసి "నేనొచ్చానండి, మీరన్న ప్రకారం. మరి మీరు వెంటనే వొచ్చెయ్యండి" అనగలనా? అన్లేను. "ఒక్క నీవే నాకు; పెక్కు నేనులు నీకు." నా వెర్రి గానీ, అంజనేయులుగారూ ఆవిడా ఈ వేళప్పుడు ఆయనింటి కెందుకు వెళతారు!

"గేటు తీసినవారు దయచేసి గేటు మూసి వెళ్ళండి."

—"మా ఆయన పన్లన్నీ అలాగే వుంటాయి. ఏది చేసినా ఎడ్వర్‌టైజ్ చేసినట్టే! ఈ బోర్డు మహిమ ఎలాంటిదంటే; మా యింటికి దొంగతనాని కొచ్చిన వాడైనా సరే; గేటు ముయ్యకుండా లోపలికి రాలేడు; గేటు ముయ్యకుండా పారిపోడు!" అన్నారు మీనాక్షమ్మగారు; ఆ బోర్డు బావుందని నేను మెచ్చుకున్నప్పుడు.



మీనాక్షమ్మగారు తమాషాగా మాట్లాడతారు డ్రెస్ అయిన దానికంటే స్మార్ట్‌గా బిహేవ్ చేస్తారు. బిహేవ్ చేసిన దానికన్నా అద్భుతంగా పాడుతారు.

"ఇంకా ఇవికాక నీకు తెలియంది మరోటుంది!" అన్నారు ఇన్కమ్ టేక్సాఫీసర్ రామస్వామిగారు; కొంటెగా నవ్వి.

"అదేంటండోయ్!" అన్నాను. తెల్లమొహం వేసి.

ఆయన అంతలోనే తేల్చేస్తూ "అన్నిటికంటా కూడా ఆవిడ ఈ వయస్సులో కూడా ఇంత అందంగా వుండడమే గొప్ప!" అన్నారు, అది ఆయన చెప్పదల్చుకున్నది కానే కాదని స్ఫురించేటట్టు.

రామస్వామిగారు సంగీతం గురించి ఆర్టికల్స్ రాస్తారు. ఆయనతో మీనాక్షమ్మగారు చాలా క్లోజ్‌గా వుంటారు. అలా వుంటారని కనకసుందరంగారికి కూడా తెలుసు. ఓసారి మీనాక్షమ్మగారు ఏదో సంగీత కచేరికి వెళ్ళి చాలా లేటుగా వచ్చేరని కనకసుందరంగారు ఆవిడమీద నా ఎదురుగుండానే చిరాకు పడ్డారు. "రామస్వామిగారు వచ్చేడా, కాన్సర్ట్‌కి?" అని అడిగారు కనకసుందరంగారు. "ఆయన నా మ్యూజిక్ మీద మంచి మంచి కామెంట్స్ రాస్తారని మీ కాయనమీద అనుమానం!" అన్నారు మీనాక్షమ్మగారు. "అనుమానం ఏం లేదు; నమ్మకమే" అన్నారు కనకసుందరంగారు.

కాలింగ్ బెల్ మోగింది, వరండామీద.

గేటు అప్పుడే మూసేను. తల ఇంటివైపు తిరిగి ఉండడాన్ని అనసూయమ్మ లేవడం కనబడింది.

ఇంట్లో యెవరో ఉన్నారు!

యామిని కళ్ళలో కదలాడింది.

యామిని ఇంట్లో వుంటే హాల్లో ఓ గంట వెయిట్‌చెయ్యవచ్చు. యామిని మాట్లాడదు. కూచుంటానని నేనంటే మేగజైన్స్, డ్రింక్స్ నామీద విసిరి కొడ్తూ పేట్రనైజింగ్ ధోరణిలో పడిపోతుంది. నాకది బాగా వుండదు. గంటసేపు మీనాక్షమ్మగారి కోసం వెయిట్ చెయ్యాలంటే రెండు గోల్డ్‌స్పాట్‌లు ఉండి తీరాలా?

వెయిట్ చెయ్యడం ప్రాబ్లమే.

మీనాక్షమ్మగారు "ఇండిఫినిట్లీ లేటు" నడుస్తున్న ట్రెయిన్ లాంటివారు. ఆవిడకోసం వెయిట్ చెయ్యడం ఇంకా పెద్ద ప్రాబ్లమ్.

మీనాక్షమ్మగారి కోసం వెయిట్‌చేస్తూ యామిని కెదురుగా కూర్చోడం—

సొల్యూషన్ లేని ప్రాబ్లెమ్!!

కాని తప్పేటట్టు లేదు.

యామినీ పూర్ణతిలక – కనకసుందరం మీనాక్షమ్మగార్ల ప్రథమ సుపుత్రిక.... బి.ఏ. ఫైనల్ పరీక్ష మూడేళ్ళనుంచీ వ్రాస్తున్న అసూర్యం పశ్య! మోడర్న్ ఆర్ట్ నేర్చుకుంటూ, మోడర్న్ ఆర్ట్‌కన్నా అయోమయం దుర్గ్రాహ్యం అయిపోయిన "హై బ్రో" గరల్ – ఇంట్లోంచి పరుగెత్తుకుంటూ వచ్చేసింది. ఆమె మాట్లాడితే వినాలనుంటుంది. కాని వింటే మొహం మొత్తుతుంది మరి.

"సారీ మేష్టారూ! మమ్మీ టౌన్లో కెళ్ళింది; అర్జంటుగా జడ్జీగారి మిసెస్ నుంచి ఫోన్‌కాల్ వస్తేను .... వన్నార్ టూ అవర్స్‌లో రిటర్నయిపోతుంది. మీరొస్తే ఎన్‌గేజ్ చెయ్యమంది. ప్లీజ్ కమిన్!"

"అంజనేయులుగారితో వెళ్ళారని అనుసూయమ్మ అంది!" అన్నాను.

"డోంట్ మైండ్ వాట్ దట్ డర్టీ బిచ్ సెడ్!"

నిస్సహాయంగా–ఆమె వెంట నడిచాను.

"మీరేంటీ, అలా వున్నారూ?" అన్నాను.

ఉలిక్కిపడి వెనక్కి తిరిగి చూసింది యామిని. "ఎలా వున్నానేం?" అని దబాయించింది.

"బాగా అలిసిపోయినట్టున్నారు!"

అంతేకాదు. ఆమె మాట్లాడుతూ వుంటే ఆల్కహాల్ వాసన వస్తోంది. జుట్టంతా రేగి వుంది. కళ్ళు నిద్రమత్తును సూచిస్తూ సగమే విడి వున్నాయి. నిద్ర కోరుకుంటున్న కళ్ళో నిద్రనుంచి అప్పుడే తెరిచిన కళ్ళో తెలీడం లేదు. మీనాక్షమ్మగారుంటే ఈమెని తాగనివ్వరు. ఆవిడ కాస్తా అలా వెళ్ళనిచ్చి ఈవిడగారు ఓ డ్రింక్ పోసుకొని వుంటుందనుకుని భయపడ్డాను.

మెల్లెక్కి వరండా దాటి హాల్లో కొచ్చేం.

"ఓహ్!" అంది యామిని చిత్రమైన పోజులో వొళ్ళు విరుచుకుంటూ "ఐ షుడావ్ ఫాలెన్ ఎస్లీప్ ఇన్ మినిట్స్!" అంది. హాలు చివర బీరువాకి నిలువుటద్దం ఒకటి వుంది. అక్కడికి తొందరగా వెళ్తూ మధ్యలో ఓసారి ఆగి, "విచ్‌లా వున్నానా" అంది. మళ్ళీ అవయవాలు తొందరగా కదిలేటట్లు చురుగ్గా అటు తిరిగి అద్దం దగ్గిర చేరింది. "గాడ్! ఐ లుక్ సో హారిబుల్!" అంది.

హాలు తలుపు దాటి లోపలికొచ్చింది అనుసూయమ్మ. "బాబూ, దీనిమీద ఎడ్రసు రాసిపెట్టరా!" అని నాకు ఇన్లాండు కవరు అందిస్తోంది.



యామిని తన గదిలోకెళ్ళింది.

బంటుపిల్లి నారాయణమూర్తి: ఫిట్టరు, డీజిల్ వర్క్‌షాపు: ఖర్గపూర్ రైల్వే స్టేషన్" అనుసూయమ్మ చెప్పిన అడ్రస్ రాస్తున్నాను.

"ఇందాక మీ రొచ్చినప్పటికి పెద్దమ్మాయిగారు తలుపులేసుకుని గదిలో కూర్చున్నారండి. మీ రొచ్చారని చెబితే తిడతారని చెప్పలేదండి" అంది అనుసూయమ్మ నింపాదిగా.

"ఉత్తరం రాసుకున్నదానివి ఎడ్రస్ రాయలేవూ?" అన్నాను.

"ఇంగ్లీషచ్చరాలు నేన్రాస్తే ఆ ఉత్తరం ఎళ్ళదండి." అని నవ్వుతూ కవరు అందుకుంది.

అనుసూయమ్మ తిన్నగా యామిని గదిలో కెళ్ళింది. నేను టీపాయ్ మీదున్న సినిమా పత్రిక ఏదో తిరగేస్తున్నాను. రెండు నిముషాలై వుంటుంది. యామిని పెద్దగా కేకలేస్తూ హాల్లో కొచ్చింది. వెనకాల ముద్దాయిలా అనుసూయమ్మ వస్తోంది.

"ఎప్పుడూ నువ్వింతే! సరిగ్గా గెస్టులెవరో వొచ్చినప్పుడే నీ కర్జంట్ పన్లు తగుల్తాయి. వాళ్ళకి కాఫీలివ్వాలో టిఫిన్లదించాలో అని ఎగ్గొట్టానికే చూస్తా వెప్పుడూనూ. నీలాంటి డొమెస్టిక్ సెర్వెంట్సుంటే మా ప్రెస్టీజ్ నిలబడ్డట్టే!........ మమ్మీ ఎన్నిసార్లు చెప్పింది నీకు! తన ఫ్రెండ్స్ వస్తే వాళ్ళని నువ్వు సరిగ్గా ట్రీట్ చెయ్యడంలేదని? మమ్మీ రమ్మంది కదాని మాస్టారొస్తే రాగానే జస్ట్ కాజువల్‌గా లేరని చెప్పేసి అయన్ని పొమ్మనేశావు! సర్లే, వెళ్ళు! మమ్మీ రాగానే చెబుతాలే, నీ పని!" అంటోంది యామిని.

"ఇప్పడే వచ్చేస్తానమ్మా! అమ్మగారొచ్చేసరికి ఇక్కడుండకపోతే అడగండి" అంది అనుసూయమ్మ.

"సర్లే వెళ్ళన్నానుగా."

అనుసూయమ్మ వెనక్కి నడుచుకుంటూ నావేపు ప్లీజింగ్‌గా చూస్తూ తలుపు దగ్గిరిసా లాగి హాలు దాటింది.

"లెటర్ రాసిందట; అదిప్పుడే పోస్ట్ చెయ్యాలిట! బ్లడీ బిచ్! దాని పన్లన్నీ అర్జంటే" అంది యామిని కోపంగా. మళ్ళీ అంతలోనే 'కైండ్'గా అయిపోయి; "నా రూమ్‌లో కూర్చుందురుగాని రండి మేష్టారూ. ఐ వుడ్ లైక్ ఎ బాత్. మీన్‌వైల్; మీరు నా బొమ్మలు చూద్దురుగాని – నో నో!! మీ రింక

పోస్టుపోన్ చెయ్యడానికి వీల్లేదంతే. నేను ఇండిపెండెంటుగా వేసినవి మీ రొక్కటీ చూళ్ళేదు. దటీజ్ వెరీ మచ్ అన్‌లైక్‌యు." అంది.

నేనేదో అందామని గొంతు సర్దుకున్నా, నంతే. హాలు తలుపు దగ్గిరికి పరుగెత్తుకెళ్ళి ద్వారం దగ్గిర నిలబడి "జస్టెమినిట్"అంది. గదిలోకెళ్ళి; అందు, లోంచి మీనాక్షమ్మగారి గదిలోకి వున్న తలుపు తెరిచి అందులోకి వెళ్ళింది. మీనాక్షమ్మగారి గది తలుపు హాల్లోకి కూడా తెరిచివుండగా; సరాసరి వెళ్ళక ఈ రూట్ ఎందుకా అని ఆశ్చర్యపడుతూనే ఆమె నన్ను రమ్మని తల అడించి వేసిన అజ్ఞప్రకారం మీనాక్షమ్మగారి గదిలోకి వెళ్ళాను.

ఆమె, స్టీరియో సెట్ మెయిన్స్‌లోంచి ప్లగ్‌డీసి, వైరంతా పొందిగ్గా చుట్టి; స్పీకర్లు రెండూ దానిమీద పేర్చింది. బాలమురళీకృష్ణ రికార్డులున్న అట్టపెట్టె తను తీసుకుంది. స్టీరియో, స్పీకర్లూ నేను తీసుకున్నాను. ఇద్దరు హాలుకి అడ్డంగా నడిచి, ఈ వైపున చివరగా ఉన్న ఆమె గదిలోకి వెళ్ళాం.

"ప్లీజ్ బి సీటెడ్, మాష్టారు. చేర్‌లో కంఫర్టబుల్‌గా లేకపోతే బెడ్‌మీద కూర్చోండి. ఎక్స్‌క్యూజ్మీ-" అని; మంచంమీద, డన్లప్‌బెడ్ మీద అడ్డదిడ్డంగా పడేసివున్న కట్టువిడిచిన గుడ్డల్ని తీసి దూరంగా పారేసింది. కొన్ని యాదృచ్ఛికంగా స్టాండుమీద పడ్డాయి.

స్టీరియో ప్లగ్ మెయిన్స్‌లో పెట్టింది. స్పీకర్లు రెండింటినీ వేరుచేసి వాటి పిన్నుని సాకెట్స్‌లో పెట్టింది. "రికార్డ్ పెట్టుకోరు?" అంది వొయ్యారంగా వొంగి కళ్ళతో నవ్వుతూ.

నేను తలాడించాను; "వేసుకుంటాలే" అన్నట్టుగా.

"నౌ; టెల్మి వాట్ వుడ్యు హావ్?"

"ఓ, నో! డోన్ట్ బాదర్ యువర్‌సెల్ఫ్" అన్నాను. నా మాట నాకే నెత్తిమీద ఒకటిచ్చుకోవా లనిపించింది.

"టీ, కాఫీ, గోల్డ్‌స్పాట్; కోకాకోలా; ఎనీ థింగ్ యు వాంట్:" అని, కొంటెగా నవ్వి "ఎనీ డ్రింక్స్ యు వాంట్!" అంది.


"ఒద్దండీ."

"మమ్మీ నన్ను చైడ్ చేస్తుంది! మిమ్మల్నిలా వదిలేస్తే!"

"నే నావిడతో చెప్తాగా!"

"నో! యు మస్ట్ టేక్ సమ్‌థింగ్. అల్‌రైట్. మీ రెలాగూ చెప్పరు. నేనే సెలెక్ట్ చేసి తెస్తాను. నో ఛాయిస్ ఫర్ యు నౌ."






ఈ లోపుగా బుజంమీద వేసుకున్న చీరా జాకెట్టూ ఎటాచ్‌డ్ బాత్‌రూం తలుపుమీద పడేసి- "ఎక్స్‌క్యూజ్మీ ఫర్ ఎ బ్రీఫ్ ఏబ్సెన్స్." అంది. అటో మెటిక్‌గా తాళంపడిపోయిన గదితలుపు తెరిచి హాలువైపు వెళ్ళింది.

నేను లేచి; "దేవాధిదేవ శ్రీ వాసుదేవ" రికార్డు ఏరుకుని ప్లేయర్ స్పీడ్ ఎడ్జస్ట్‌చేసుకుని; రికార్డు మేట్‌మీద పెట్టి అన్‌చేసేను. మధురమైన బాలమురళీకృష్ణ కంఠస్వరంలోంచి మహత్తరమైన సంగీతం వినే మత్తుకి సిద్ధంకాసాగాను.

రెండు నిముషాలైంది.

చేతిలో పెద్ద రైల్వేసైజు గ్లాస్‌తో గదిలో అడుగుపెట్టింది యామిని. గ్లాసులో ఏదో డ్రింక్ వుంది. విస్కీ- సోడా కావచ్చు; సుగంధి షర్బత్ కావచ్చు. రంగునుబట్టి చెప్పడం కష్టం. రుచిచూస్తే తప్ప తెలీదు.

తలుపును పెద్ద చప్పుడుతో మూసి; "ఐ నో, యులైక్ ఇట్. ఓసారి మమ్మీ అఫర్‌చేస్తే పుచ్చుకున్నారు." అని గ్లాసు నాకు అందించబోయింది.

నేను వద్దన్నట్టు చెయ్యూడించాను.

"డ్రింక్ తీసుకుంటూ మ్యూజిక్ ఎంజాయ్ చెయ్యండి నర్సరాజుగారూ; బావుంటుంది" అని అపుకోలేని నవ్వుతో అంది; యామిని. ఆమె తొడుక్కున్న "గురూ" షర్ట్‌మీద ఏదో ద్రావకం ఒలికిన చిహ్నాలున్నాయి; మెడదగ్గిర, రొమ్ము మధ్య; ఇంకా లోపలికి జాలువారి క్రిందికి ప్రవహించినట్టు-

ఈమె ఇందాక నేను రాకముందు కొంచెం తాగిందన్నది ఖాయం. మళ్ళా

ఇప్పుడు మరో గ్లాస్ ఫ్రిజ్ దగ్గిర నుంచునే గల్ప్‌చేసినట్టుంది. "రా" కొట్టేదం దాక వచ్చిందా?

"ఓకే; ఇట్స్ లెఫ్ట్ టు యు." అని గ్లాసు నాకు చాలా దగ్గిరసా పెట్టేసింది. "షెల్ఫ్‌లో మీదనే వున్నాయి నా పిక్చర్స్. అవి చూడ్డంమాత్రం మర్చిపోకండి; మ్యూజిక్‌లోపడి. మీకూ మమ్మీకి మ్యూజిక్ వుంటే మరేమీ అక్కర్లేదు!........ అఫ్‌కోర్స్! నేనో పెద్ద ఆర్టిస్టునని క్లెయిమ్ చెయ్యనుగానీ; అర్ ఒక పర్వతమైతే దాని స్లోప్స్‌మీన కొట్టిన పల్టీలు, నా బొమ్మలు!" అని అల్లరిగా చూస్తూ బాత్‌రూమ్‌లో దూరింది యామిని.

"ఈవేళ, నా—

ఆరు శత్రువులను..........

అంటున్నాడు బాలమరళీకృష్ణ వాసుదేవుడితో దీనంగా.

*      *      *

కిందటేడు నే నిక్కడి పి.జి.సెంటర్లో యమ్మే చదవడాని కొచ్చిన కొత్తలో; డాక్టర్ చంద్రశేఖరంగారు నన్ను కనకసుందరంగారికి పరిచయం చేసేరు.

కనకసుందరం పడమటి దేశంవాడు. పెద్ద ఇంజనీరు. మూడేళ్ళ క్రితం వరకు శ్రీశైలం ప్రాజెక్ట్‌లో పనిచేస్తూ ఉండేవాడట. కాంట్రాక్టర్ల దగ్గిర బాగా డబ్బులు కొట్టేసి గవర్నమెంట్ స్టోర్స్‌లో సరుకు మాయంచేయించేసి; ఇలాగ, ఇనప్పెట్టికి లకార గుణింతం నేర్పేడట. ప్రభుత్వంవారు ఇతన్నేదో చెయ్యాలని, ఈయనేమో ప్రభుత్వంవారు తననేమీ చెయ్యకుండా చూసుకోవాలనీ ప్రయత్న-ప్రతి యత్నాలు చురుగ్గా జరగ్గా; ఈయన రిటైరైపోవడమనే మధ్యే మార్గం దొరికిందట. ఇప్పుడు కాంట్రాక్టులు చేస్తున్నాడు. డిపార్టుమెంటులో పెద్ద పెద్ద ఇంజనీర్లంతా ఎరిగున్నవాళ్ళు కావడంవల్ల ఈయన పని మూడుపాళ్ళు సిమెంటు ఆరుపాళ్ళు ఇసకా వేసినట్టు "కాంక్రీటు"గా వుంది.

కనకసుందరంగారి భార్య మీనాక్షమ్మగారు. అవిడ పెద్ద సంగీతవిద్వాంసురాలు. ముప్పై ఏడేళ్ళు. చెంబై వైద్యనాధ భాగవతార్; జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం; మధురై మణిఅయ్యర్; మొదలైన తమిళ విద్వాంసులతో అవిడకి సన్నిహితమైన పరిచయం వుండేది. వారి శుశ్రూష అవిడ కొక పెద్ద "ఎసెట్." మీనాక్షమ్మగారి ద్వారా కనకసుందరంగారి డబ్బులో చెప్పుకోదగ్గ భాగం సంగీత పరిశ్రమమీద ఖర్చవక తప్పలేదు. మాంచి టేప్‌రికార్డరు; లెక్కలేనన్ని టేపులు; స్టీరియో, అంతులేని రికార్డులు; ఇలా, ఇంట్లో అవిడకొక పెద్ద మ్యూజిక్ లైబ్రరీ వుంది. చుట్టుపక్కల ఏవూళ్ళో సంగీతకచేరి జరిగినా, కుటుంబం యావన్మందీ కార్లో వెళ్ళి ప్యాట్రన్ టిక్కెట్స్‌తో విని రావలసిందే. సంగీత విద్వాంసులనీ, సంగీత కళాభిమానులనీ ఇంటికి ఆహ్వానించి విందులు మందులు ఇవ్వడం వొక ప్రఖ్యాతమైన హాబీ, అవిడకి.

వాళ్ళ రెండో అమ్మాయి హేమలత; నా దగ్గిర ట్యూషన్ చెప్పించుకోవడం ద్వారా నాకా యింటితో సంబంధం ఏర్పడింది. నాది చిత్రమైన కెరీరు. స్కూల్ ఫైనల్, పి. యు. సి. ల్లో మేథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ; బి. ఏ.లో హిస్టరీస్-తెలుగు; బియ్యీడీ చదివి మూడేళ్ళ టీచర్ సర్వీసు; స్టడీ-లీవుమీద ఎం. ఏ. చదువు; అందులో సబ్జెక్టు ఇంగ్లీషూనూ. హేమలత రెండుసార్లు మెట్రిక్ తప్పింది. ఇంగ్లీషు, మేత్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ ఇంగ్లీషు మీడియంలో చెప్పాలిట: తెలుగు మాత్రం తెలుగు మీడియంలో చెబితే చాలునట. అన్నీ చెప్పగల టీచర్ని నేనొక్కణ్ణే దొరికినట్టుంది. అవన్నీ అలావుంచి; సంగీతం అంటే చెవి కోసుకునే గుణం, అభిరుచీ నా కుండడం వల్లనే నాకా యింట్లో ప్రవేశం దొరికిందనక తప్పదు. నన్ను మొదట వారికి పరోక్షంగా పరిచయంచేసిన డాక్టర్ చంద్రశేఖరంగారు ఒక సంగీత కచేరికి యధాలాపంగా రావడం తటస్థించింది. అప్పుడాయన నన్ను కనకసుందరం దంపతులకు ప్రత్యక్షంగా పరిచయం చేసేరు. "హౌడిడిట్ హాపెన్ యు ఆర్ హియర్?" అని కనకసుందరంగారు ఆశ్చర్యపడడం; "బికాజ్ ఐ లవ్ మ్యూజిక్" అని నేను చెప్పడం; "దెన్ వుయ్ షుడ్ లవ్ టు టేక్ హిమ్ టు అవర్ ఫోల్డ్" అని మీనాక్షమ్మగారు సెటిల్‌చేయడం జరిగాయి.

హేమ కాన్వెంట్ పిల్ల. ఇంగ్లీషు తప్ప తెలుగు అసలు మాట్లాడేదే కాదు, అనసూయమ్మకి కొంచెం కూడా ఇంగ్లీషు రాదని, "ప్రయిమరీ వాంట్స్" తెలుగులో "ఎక్స్‌ప్రెస్" చెయ్యవలసి వస్తోందనీ విసుక్కునేది. ఆమెకి ట్యూషన్ చెప్పటం ఒకానొక మరపురాని అనుభవం; అగ్నిపరీక్ష కూడాను.

వారానికి ఆరురోజులు; రోజుకి మూడుగంటల చొప్పున చెప్పాలి. మూడు గంటల్లోనూ "రాజ్‌కపూర్ సినిమాలాగా" రెండు ఇంటర్వెల్స్ ఉండేవి. ఒకసారి డ్రింక్ తీసుకొని; వాళ్ళ మమ్మీ దగ్గర "బ్రిషప్" అయి వచ్చేది. మరోసారి వెళ్ళి "డ్రెస్ ఛేంజ్" చేసుకొచ్చేది. ఈ రెండు ఇంటర్వెల్సూ, తరవాత చెప్పబోయే సబ్జక్టులు నెమరేసుకోడానికి నాకు పనికొచ్చేవి.

ట్యూషన్ టైమ్‌లోనేకాక; ఎప్పుడూ కూడా హేమ నా కెదురుగా కూర్చో లేదు. సోఫాసెట్‌లో భాగంగా వుండే సోఫాలో నా పక్కనే కూర్చొనేది. వీలయి నంతవరకు చదువు చెప్పనీకుండా నన్ను పక్కదారి పట్టించేది. "మూవీస్ స్టోరీస్" "కామిక్స్" వర్ణించుకుంటూ ఫెళ్ళున నవ్వుతూ తుళ్ళిపడుతూ వుండేది; యధాశక్తి. యధాశక్తి "హౌ డు యు లైక్ దిస్ లుంగీ" అనో, హౌ డు యు ఫీల్ ఐ లుక్ ఇన్ దిస్ జీన్స్" అనో ప్రశ్నించి చెప్పేదాకా వేధించుకు తినేది. "ఎక్సలెంట్" అనో "వండర్ఫుల్" అనో, "ఫెంటాస్టిక్" అనో "స్టాక్ అన్సర్స్" చెబితే లాభంలేదు. "పీలిట్ అండ్ టెల్మియార్" అని నా చెయ్యి తన తొడమీ దేసుకుని "యార్" అన్నందుకు "సారీ" చెప్పేసేది. మొహంమీద కొత్తగా లేస్తున్న "పింపుల్" వీపుమీద "సడెన్"గా తెగిపోయిన "బటన్" లాంటి వేవో రోజుకొకటి "ఇన్వెంట్" చేసి; వాటిని "మెండ్" చెయ్యమని పురమాయించేది. పద్దెనిమిదేళ్ళొచ్చి; ఇరవై ఏళ్ళదాన్లా కనబడుతూ; తనకంటె ఏడేళ్ళే పెద్దఅయిన యువకుడి దగ్గర అంత "క్లోజ్"గా వుండే ఏ యువతి అయినా ట్యూటర్‌కి అగ్ని పరీక్షే కదా. చెయ్యి చురక్కుండా కాలు జారకుండా ఆ తొంభై రూపాయల ఉద్యోగాన్ని అలా కష్టంతో నెట్టుకొచ్చి చివరికెలాగో హేమ మెట్రిక్ పాస్ అని పించేను. హేమ నా ట్యూషన్‌వల్లనే పాసయిందని నేను గర్వపడుతున్న రోజు, వాళ్ళ మమ్మీ నన్ను థేంక్‌చేస్తున్నరోజు రిజల్ట్ వచ్చినరోజు; హేమ నా గురించి చాలా నిర్దయగా వ్యాఖ్యానించింది. తను లెసన్స్ ఎగ్గొట్టడానికి చేసిన ప్రయత్నాలు ఏవీకూడా నేను పసిగట్టలేకపోయాననీ; తను నన్ను ఎట్రాక్ట్ చెయ్యడానికి చేసిన ట్రిక్స్‌కి మాత్రం విత్‌స్టాండయ్యాననీనూ. రెండూ విద్రోహక చర్యలు. నేను రెండిట్నీ విజయవంతంగానే ఎదుర్కొన్నాను. అది గ్రహించి నన్ను కాంప్లి మెంట్ చెయ్యవలసిందిపోయి; ఇలా కామెంట్ చేసిందన్నమాట. పోనీ, కనక సుందరంగారైనా నా వేపు ఒకమాట వెయ్యలేదు. పైగా దట్స్ ట్రూ మై చైల్డ్ యువర్ సచ్ ఎ డామినేటింగ్ ఫిగర్! అంతెందుకు! డిస్ట్రిక్ట్ జడ్జి మాధవయ్య గారు ఎల్డర్లీ ఫెలో కూడా నేనొక్కణ్ణే వాళ్ళింటి కెడితే "వై డు యు కమ్‌ఎలోన్" అని మీదపడిపోతాడంతే. "బ్రింగ్ ఎట్‌లీస్ట్ యువర్ సెకండ్ పప్; నెక్స్ట్ టైమ్" అని ప్రాధేయపడతాడు. మీనాక్షమ్మగారు మాత్రం నా వేపు తియ్యగా చూసి సన్నగా నవ్వేరు, "సో యువార్ నాట్ సెడ్యూస్డ్....ఓకే, లీవిట్ టు మి" అని అర్థం చెప్పొచ్చు. కాని ఎవరితో చెప్పుకోడం!.... తలచుకోడమే ప్రమాదం కదా.



మీనాక్షమ్మగారికి బాలమురళీకృష్ణంటే యిష్టం. ఇష్టమేమిటి, వెర్రి! ఆయన రికార్డులన్నీ కొనేసే రావిడ. ముప్ఫై నలభై మైళ్ళ దూరంలో ఎక్కడ బాల మురళీకృష్ణ కచేరి జరిగినా ఆవిడ అక్కడికి ముందురోజు వెళ్ళిపోయేటంత హడా విడి చేస్తారు. వీలుంటే వెళ్ళిపోతారు కూడాను. ఫ్రంట్ రోలో కూర్చుని; ఆయన పాడినా, పాడకపోయినా, నవ్వినా, వెనక్కి తిరిగి ఎవర్నో ప్రేమతో పలక రించినా స్వరప్రస్తారం సందర్భంగా గానాలోచనలతో తలపైకెత్తినా; ఆయన్నే చూస్తూ మైర్ ఆఫ్ అడ్మైరర్‌లో పడిపోతారు. బేటరీతో పనిచేసేదో; కరెంటుదో; ఏదో తన టేప్‌రికార్డర్ మీద ఆయన కాన్సర్ట్ అంతా ముందుగానే పర్మిషన్ తీసుకుని రికార్డ్ చేస్తారావిడ. ఇంటికొచ్చాక అది మళ్ళీ 'ప్లే' చేసి; తన్మయత్వం చెందుతారు. రెండు మూడు వారాలపాటు మా కందరికీ మురళీ గానామృతం ప్రసాదంలా పంచిపెడతారు.

మీనాక్షిగారికి బాలమురళీకృష్ణంటేనే కాక ఆయన అడ్మైరర్స్ అంటేకూడా వల్లమాలిన యిష్టం. బాలమురళీకృష్ణ పాడిన సదాశివ బ్రహ్మేంద్రర్ కీర్తనలు సరిగ్గా ఆయన బాణీలో ఆయన సంగతులన్నీ తు-చ- తప్పకుండా వేసి పాడగల ననీ నా మీద ఆవిడకి ఎనలేని అభిమానం ఏర్పడింది. "ఇమిటేషన్ ఈజ్ వన్ ఆఫ్ ది బెస్ట్ వేస్ ఆఫ్ ఎప్రీసియేషన్" అని నన్ను బాలమురళీకృష్ణ అడ్మై రర్స్‌లో కలిపేసే రావిడ. అందువల్ల కొంత నష్టపోయినా, మీనాక్షమ్మ గారి అప్తుల్లో లిస్టప్ అయిపోడంవల్ల ఆ నష్టం కాంపెన్సేట్ అయిపోయిందని చెప్పొచ్చు. డాక్టర్ చంద్రశేఖరంగారు నన్ను వాళ్ళింట్లో హేమ ట్యూటర్‌గా ప్రవేశపెట్టిన కొన్నాళ్ళకి నా గురించి ఆవిణ్ణి అడిగేరు; "హవ్ డు యు లైక్ దిస్ యఙ్మాన్" అని. దాని కావిడ ఉదారంగా నవ్వేసి; "నా హార్ట్‌లో బాలమురళీ కృష్ణ కాన్సర్ట్ చేసే స్టేజ్ ఉందిగా; ఆ స్టేజ్‌మీద ఈయనున్నారు." అన్నారు. బహుశా తాంబూరా పట్టా వుంటానేమో అని గర్వపడ్డాను. చంద్రశేఖరంగారు, ఇన్కమ్‌టాక్స్ ఆఫీసర్ రామస్వామిగారు; సూపరింటెండింగ్ ఇంజనీర్ రఘు నాథరాజుగారు బిజినెస్‌మాన్ అంజనేయులుగారు, సిమెంట్ డీలర్ సుబ్రహ్మణ్యం గారు; అన్నట్టు మర్చిపోయాను; ఎక్స్ ఇంజనీర్ అండ్ ప్రెజెంట్ కాన్ట్రాక్టర్ డి. ఎఫ్. కనకసుందరంగారు - ఎందరుంటే నాకేమి! బృందావనమది అందరిదీ—

హేమ వాళ్ళ బాబాయిగారింట్లోవుండి ఇంగ్లీష్ మీడియమ్ కాలేజీలో చదవడం కోసం హైద్రాబాద్ వెళ్ళిపోయిన దగ్గర్నుంచీ మీనాక్షమ్మగారు నామీద స్పెషల్ ఇన్టరెస్ట్ చూపిస్తున్నారు. నన్ను గాయకుడిగా తీర్చిదిద్దాలని దీక్షపట్టారావిడ. నాకు


క్లాసికల్ మ్యూజిక్ నేర్పిస్తానన్నారు. నన్ను విజయవాడ తీసుకెళ్ళి ఆలిండియా రేడియో లైట్‌మ్యూజిక్ సెక్షన్లో ఆడిషన్ టెస్ట్ చేయించేరు. విజయవాడ కేంద్రం నుంచి వెలువడే నా లైట్‌మ్యూజిక్ ప్రోగ్రాం కోసం నేనీ మధ్య కొన్నిపాటలు ప్రాక్టీస్ చేసేను. అవి టేప్‌చేసి, తిరిగ్గా రెండుమూడు సార్లు విని ఎనలైజ్ చేస్తానన్నారు మీనాక్షమ్మగారు. ఈ మధ్య నే నావిడతో - ఆవిడ రూమ్‌లో కాదుగానీ-కార్లో, కారిడార్స్‌లో; లాన్స్‌లో, పిక్చర్ హౌసెస్‌లో, కాన్సర్ట్ హాల్స్‌లో; బీవన్ ఎలోన్ విత్ హర్ సెవరల్ టైమ్స్।" ఇవాళ: "బట్ ఫర్ దిస్ బ్లెసెడ్ మంకీ అఫ్ ఎన్ ఆంజనేయులు; ఐ షుడ్ హావ్ బీన్ ఎలోన్ విత్ హర్ ఇన్ హర్ వోన్ రూమ్।" అని చెప్పొచ్చు.

*　　　*　　　*

యామినీపూర్ణతిలక - గ్రేట్ ఆర్టిస్టు అవుతుందో లేదో నాకు తెలిదు. కాని ఆమె బొమ్మలు నలుగుర్నీ ఆకర్షించే అవకాశం వుంది. ఆ నలుగుర్లో ఎక్కువమందికి అర్థమయ్యే ప్రమాదం కూడా వుంది. అన్ని కళల్లోను అర్థమయ్యేది గొప్పదా. అర్థంకానిది గొప్పదా అన్న సంఘర్షణ వుందని నాకు తెలుసు.

"వినీలాకాశం" అని ఒక బొమ్మ వుంది; ఆమె ఫైల్లో కాగితంమీదనే వేసింది రంగుల్లో; దాంట్లో ఒక స్త్రీ వుంది. ఆమె గుండెకు ఎడమ పక్కన పెద్ద తూట పడినట్టుగా ఖాళీగా వుంది. ఆమె హృదయం ఆమె దగ్గిర లేదన్న మాట. ఆ హృదయాన్ని ఆమె తన చేత్తో పట్టుకుని ఎవరికో అందిస్తోంది. హృదయం ఎనటామికల్‌గా వుండే ఆకారంలోనే చిత్రించబడింది. అది ఇంతా అంతా కాదు; ఇంచుమించు కాగితం అంతా ఆక్రమించి వుంది. అంటే ఆకాశమంత ఆ హృదయం స్త్రీకి వుందనో యేమో ఆమె భావం. హృదయంలోకి వచ్చే రక్తం మాత్రమే లెక్కకి తీసుకుని అపరిశుద్ధ రక్తపు రంగు (నీలం) ఆ హృదయం అంతటికీ పూసింది. అనంతమైనదీ, వినీలమైనదీ అయిన ఆకాశంలాంటి ఆ హృదయాన్ని ఆమె ఎవరికో సమర్పిస్తోంది. కాగితానికి ఈ మూలను, ఒక ఫ్యూనీ లిటిల్ క్రీచర్ వున్నాడు. పురుషుడని చెప్పేటందుకు చిహ్నం వుంది. వాడు ఆమె అందిస్తున్న హృదయాన్ని బహుశా దాని అనంతత్వాన్ని అందుకోలేక కాబోలు। భయంగా చూస్తున్నాడు. అది నా కొద్దన్నట్టు సంజ్ఞ చేస్తున్నాడు. నాకు హృదయం వద్దు శరీరం చాలునన్నట్లు ఆమె అందించని దాన్ని అర్థిస్తున్నాడు. రంగుల కాంబినేషను ఆకారాలూ అనవసరంగా ప్రఖ్యాతి






చెందిన ఆర్టిస్టువిలా వున్నాయి. స్ట్రోక్ అంతకన్నా కూడా పేలవంగా వుంది.

ఇలాంటివి అయిదారు వరకు ఉన్నాయి; పెద్దవి; భారీ ఎత్తున వేసినవి.

మిగిలిన వాటిలో నేచర్ స్టడీ-ఫోటోలు చూసి వేసినవి, దృశ్యం చూసి స్కెచ్ వేసుకుని గుర్తుంచుకొని డీటేల్స్ వర్కవుట్ చేసినవి ఉన్నాయి.

కాని, సంగీత కచేరీలకి వాళ్ళమ్మగారితో వెళ్ళినప్పుడు అక్కడ కూర్చుని వేసిన స్కెచ్‌లు నాకు చాలా బావున్నాయి. వాటన్నిట్లోను ఆయా కళాకారులు ఆ స్థాయికి చేరడానికి చేసిన కృషో అనుభవించిన వేదనో ప్రస్ఫుటంగా కనబడేటట్లు: వారి భౌతిక ఆకారాలని కాక, మానసిక పరిణామాలను చిత్రించిందామె. ఎమ్మెస్ సుబ్బులక్ష్మి, ఎమ్మెల్ వసంతకుమారి, డి.కె. పట్టమ్మాళ్, చిట్టిబాబు, వి.జి. జోగ్, బిస్మిల్లాఖాన్, హరిప్రసాద్ చౌరాసియా, ఎన్. రమణి, బాలమురళీకృష్ణ-ఇంకా చాలా వున్నాయి అందులో.

వాటిల్లో కూడా నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించినవి, రాధ-జయలక్ష్మి, టి. ఆర్. మహాలింగం - ద్వారం మంగతాయార్లవి. మొదటి జంట, జంట గాయకులు శరీరాలు వేరయినా నాదం ఒకటిగా వారు ప్రఖ్యాతలు. యూనిజన్ చిహ్నం చేసి వేసింది. ఆ స్కెచ్చి బాగానే వుంది. కాని, మహాలింగం, మంగతాయార్లు జంట కళాకారులు కారు. వారు రెండు జాతులు; అవి రెండు వాద్యాలు. రెండు నాదాలు. కాని ఎందుకో ఆ రెండూ ఒక్కటే అయ్యాయి.

ఏదో ఐక్యభావం ఆ రెండు వాద్యాల్లోంచి ఒకే నాదం వస్తున్న స్ఫురణను శ్రోతులకిస్తోంది. ఈ భావాన్ని చిత్రించడానికి ఆమె వాయులీనం ఫింగర్ బోర్డ్‌ని గుండ్రంగా చిత్రించి దానికి వేణువుకుండే బెజ్జాలు వేసింది. వయొలిన్ కమాను విహంగం గుండెల్లో పొడుస్తోంది. అతని బాధ ఫ్లూట్‌లోంచే పలుకుతోంది కాని వయొలిన్ లోంచి బయటపడుతోంది.

ఆ బొమ్మలన్నీ చూసి అలసిపోయాను.

షెల్ఫులో ఇంకా ఏమైనా అసంపూర్తి చిత్రాలుంటాయేమోనని చూస్తే అందులోంచి ఇంకో స్కెచ్‌బుక్ బైటపడింది. శ్రీశైలం ప్రాజెక్టు, మల్లేశ్వరాలయం మొదలుకొని చాలా వ్యక్తిగతమైన చిత్రాలున్నాయి అందులో. మీనాక్షమ్మగారికి ఎంతమందితో సన్నిహిత సంబంధం వుందో అందరి బొమ్మలూ వున్నాయి, నాది తప్ప. అందరికీ నిర్మోహమాటంగా అంటగట్టవలిసిన భావం అంటగట్టింది, యామిని. అంటే ఆవిడ్ని చాలా నిశితంగా పరిశీలిస్తోందన్నమాట. అందులో నేను లేనందుకు సంతోషించాను. పేజీలు తిరిగేస్తూవుంటే నన్ను ఆశ్చర్యంలో పడేసిన మరో బొమ్మ కనిపించింది;— హేమా, నేనూ! హేమకి కామినీ భావం ఇచ్చింది. నా బొమ్మలో సాత్వికత వుంది. బొమ్మ కింద ఏదో రాసి, మళ్ళీ తెలియకుండా కొట్టేసింది. అది చదవడానికి ప్రయత్నం చెయ్యగా చెయ్యగా; "నేను నువ్వయితే అతను అతను కాడు" అని అస్పష్టంగా అర్థమైంది. నమ్మకంలేదు. ఆ పుస్తకం వెంటనే దాచేశాను. అవి ఎవరికైనా చూపించే ఉద్దేశం యామినికి ఉన్నట్టు తోచదు...... పుస్తకం వెనకట్టమీద ఒక అడ్రస్ ఉంది;— బంటుపల్లి నారాయణమూర్తి, ఫిట్టర్, డీజిల్ వర్క్‌షాపు, ఖర్గపూర్ రైల్వేస్టేషన్—ఈ ఎడ్రస్ ఎక్కడో చూశాను...... అనసూయమ్మ ఉత్తరం మీద నే నిందాక రాసినదని ఒక్క నిమిషంలోనే గుర్తొచ్చింది. ఎవడీ నారాయణమూర్తి? అనసూయమ్మకి మాత్రం కావలసినవాడే. అయితే వీడి అడ్రస్ యామిని ఇంత రహస్యంగా దాచిన ఈ స్కెచ్‌బుక్ వెనకాల ఎందుకుంది? ఈమె చేతకూడా అనసూయమ్మ కొన్ని ఉత్తరాలమీద అడ్రస్ రాయించుకుందేమో? రాయించుకుంటే రాయించుకునే ఉండొచ్చు. కాని ఆ ఎడ్రస్ ఈమె ఇంత గుట్టుగా పుస్తకంలో నోట్ చేసుకోడమెందుకు?

ఆ మూలని అల్మైరామీద నిలబెట్టి ఒక పెద్ద బొమ్మ ఉంది. ఎర్రని కాగితం చుట్టబెట్టి రిబ్బన్‌లాంటి సిల్క్‌టేపుతో కట్టి వుంది. విప్పుకుని, విప్పాను. మౌంట్‌మీద అంటించి వుంది. ఏదో కాంపిటీషన్‌కో ఎగ్జిబిషన్‌కో పంపాలని



ప్రయత్నిస్తున్నట్టు-

ఆ బొమ్మ నాకు కాసేపటిదాకా అసలేమీ అర్థంకాలేదు.

అందులో వొక లంబకోణ త్రిభుజం వుంది. త్రిభుజం మూడు బిందువుల దగ్గిరా ముగ్గురు మనుష్యులు. ఒక్కొక్కరు మిగిలిన యిద్దర్నీ చూసి వేళాకోళంగా నవ్వుతున్నారు. ప్రతివారు ఏదో ఓ పక్కకి ఆకర్షితులవుతున్నట్టు వారి అంశలకో, మేగ్నెటిక్ ఫీల్డులో లాంటి గీతలద్వారా: స్పెర్మటోజోవా లాంటి ఆకారాలు గల రేణువుల ద్వారా చూపించింది. దాని పేరు, "లంబము-విలంబము."

అయిదు నిమిషాలు బొమ్మనలా కళ్ళెదుట పెట్టుకోగా; లంబము అనేది ఒక గీతకు మరో గీత క్రాస్‌గా వచ్చి తాకడం అనే పరిజ్ఞానంవల్ల అది ప్రేమకు చిహ్నమేమోనని భావించాను. 'విలంబము' అంటే ఆలస్యం కదా. అంటే? ప్రేమ సఫలం కావడానికి ఆలస్యం కావచ్చునని భావమా? "హార్ ఫెచ్‌డ్" ఐడియా లాగుంది. లేక నా తలకాయ ట్యూబ్‌లైటా?......ఈ బొమ్మ భావం అడిగి తెలుసుకోవాలి, యామిని—

హటాత్తుగా ఆ బొమ్మలో ఒక విషయం నా కళ్ళు గుర్తుపట్టాయి. నేను నిర్ఘాంతపోయాను.

ఆ బొమ్మలో ఉన్న మూడు బిందువులూ నేను, మీనాక్షమ్మగారు, యామిని? ఏదో 'క్లూ' దొరుకుతుందేమో అన్నట్టుగా బొమ్మ అటు తిప్పాను. "ఐ లవ్ యు" అనుంది.

నన్ను చూడమని ఆమె చెప్పిన బొమ్మల్లో ఇదికూడా లేదు. ఇందాక స్కెచ్‌బుక్‌లో వాళ్ళ అమ్మగార్ని వివిధ భంగిమల్లో చూపినవి చూసిన దాని కన్న ఇప్పుడు కొంచెం బెదురు ఎక్కువైంది ...... గబగబా పొట్లాం కట్టేసి బొమ్మని యథా స్థానంలో పెట్టేశాను.

స్కెచ్‌బుక్‌లో మీనాక్షమ్మగారి ఫ్రెండ్స్‌లో నే నెందుకు లేనో ఇప్పుడు నా కర్థమైపోయింది!

"ఐ లవ్ యు!"...... 'యు' అంటే?...... అసలు 'ఐ' అంటే యెవరని?

* * *

ప్లేయర్ మీద "వెంచర్స్" సంగీతం హైఫెడెలిటీ స్టీరియో స్పీకర్స్ లోంచి అట్టహాసంగా వస్తోంది. నేను బుద్ధిగా కూర్చుని మీనాక్షమ్మగారి గది

లోంచి తెచ్చుకున్న సంగీత కచేరీల ఫోటోల అల్బమ్ తిరగేస్తున్నాను. అప్పు డొచ్చింది యామిని, బాత్‌రూమ్‌లోంచి.

ఆశ్చర్యం పెనుహాసంగా మార్చుకుని వెంచర్స్‌ని ప్లేయర్ మీద చూపించి "ఇదేమిటీ పతనం!" అన్నట్టు నోటికి చెయ్యి అడ్డం పెట్టుకుంది.

చీరా జాకెట్టూ వేసుకున్న యామిని "గుడ్డి" సినిమాలో జయభాధురి లాగ ఒక్కసారి ఎదిగి పెద్దదై పోనట్టు కనబడ్డాది. వీళ్ళమ్మా నాన్నా దీనికి పెళ్ళెప్పుడు చేస్తారో, పాపం!

"ఆడవాళ్ళంతా వొక్కటే" అని నవ్వాను యామిని వేసిన బొమ్మలు చూసేక నేను వాళ్ళింట్లో ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా తనకీ; అతి సన్నిహితుడను అయిపోయినట్టుగా ఒక ఆలోచనా తరంగం కదిపింది నన్ను.

"ఎలా?"

"నేను బాలమురళీకృష్ణ రికార్డ్ వింటే కామెంట్ చేసేవు. వెంచర్స్ వింటే కూడా కామెంట్ చెయ్యకుండా వుండలేకపోయావు!.........అదాపేస్తాను; నువ్వు పాడు!" అన్నాను; ప్లేయర్ ఆపుచెయ్యడానికి లేస్తూ.

"నేనా? ఔటాఫ్ ఆల్ పీపుల్! నాకే పాడ్డం వొస్తే—" అంది యామిని పెద్దగా నవ్వుతూ.

నేను తనని ఏకవచన ప్రయోగం చేసినందుకేమీ అన్లేదు. అనటం మాటకేం, అనుకొనేలేనట్టుంది!

"నీకు పాడ్డం వస్తే మీనాక్షమ్మగారి దగ్గిర మానేసి నీ దగ్గిరే నేర్చుకుంటాను!"

"అందానికి మా చెల్లీ, పాటకి నేనూ—" అని నవ్వింది యామిని.

రికార్డ్ ఆపేశాను. గదిలో నిశ్శబ్దం యామిని ఆర్ట్‌లో ఇమాజినేషన్ లాగ సొలెమ్‌గా వుంది.........

"నా బొమ్మలవీ చూసేరా?" అంది యామిని; నా అడ్మిరేషన్ కోసం ఆశగా కళ్ళు తెరచి చూస్తూ.

"యువర్ పిక్చర్స్ ఆర్ సింప్లీ మార్వెలస్!"

"థాంక్సెలాట్." అంది యామిని; ఆనందంతో. షెల్ఫ్ దగ్గిరకెళ్ళి బొమ్మల కట్ట తీసింది. "చెప్పండి; ఇందులో మీ కేది బాగా నచ్చింది; గుడ్, బెటర్ అండ్ బెస్ట్!" అని మంచంమీద నాపక్క కొచ్చి కూచుంది. ఆ బొమ్మల కట్ట నా వొళ్ళో పెట్టింది.



"బొమ్మల్లో వినీలాకాశం; స్కెచ్‌లో రాధ-జయలక్ష్మి, మహాలింగం — మంగతాయారు ఇంకొన్ని చూపించేను. వీటిల్లో చాలా సటుల్‌గా వుంది ఇమాజినేషన్!" అన్నాను.

"థాంక్స్ వరసరాజుగారూ! మెనీమెనీ థాంక్స్! నా ఇండస్ట్రీ మీరు రికగ్నైజ్ చేసేరు" చాలా పరవశం అయిపోతూ అంది, యామిని.

"అందరూ రికగ్నైజ్ చేస్తారు. యు విల్ బికమ్ ద గ్రేటెస్ట్ ఆర్టిస్ట్ ఆఫ్ యువర్ ఏజ్" అన్నాను.

"వీటిని మీ కెప్పుడో చూపించి వుండవల్సింది......... ఐ లాస్ట్ ఎ గుడ్ డీల్ ఆఫ్ ఎంకరేజ్‌మెంట్ ఆల్ దీజ్ డేస్." అని ఎంతో బాధపడింది యామిని.

"ఇదుగో చూడు.... ఈ బొమ్మ చూసి నేనెంతో యిదైపోయాను!" అన్నాను! అతి సన్నని బంగారపు తీగెలతో సింబలైజ్ చేసి లతామంగేష్కర్ కంఠ మాధురికి చేసిన రూపకల్పన చూపించి.

యామిని మొహం ఆనందంతో విప్పారింది. "ఐమ్ సో గ్లాడ్ టు హేవ్ యు సీయింగ్ దీజ్ హంబుల్ థింగ్స్!" అంది. నా చేతులు పట్టుకుని మీదికెత్తి.

"మాట హంబుల్‌గా వుంది. అర్ట్ ఏమో సబ్లైమ్‌గా వుంది." అన్నాను.

"ఐ విల్ కిస్ యు!" అని బెదిరించింది యామిని; వేలు ఆడిస్తూ.

నాక్కూడా కిక్కొచ్చేస్తోంది. నా చిన్న మెదడు; "మాటలు తగ్గించవోయ్ వెర్రి పీనుగా!" అని ఫైనల్ వార్నింగిచ్చేసి అబ్లివియాన్‌లోకి వెళ్ళిపోయింది.

"ఎండ్, యు ఆర్ వండర్ఫుల్!" అన్నాను; స్నానంచేసి రావడాన్ని తెల్లగా మెరిసిపోతున్న ఆమె బుగ్గ మీద వేలెట్టి వెంటనే తీసేసి.

"థాంక్యూ, థాంక్యూ! థాంక్యూ మిలియన్ టైమ్స్!"

యామిని, మంచంమీద నా పక్కనే కూర్చునుంది. బొమ్మలన్నీ దొంతర పెడ్తూ "ఓ! ఇదెలా వొచ్చిం దిక్కడికి, దిస్ హారిబుల్ థింగ్!" అన్నది; పక్కనే వున్న కాన్సర్ట్‌ల ఫోటోల అల్బం తీసి. "అవి పరేగానీ మేష్టారూ; నే నొక్కటడుగుతాను చెప్తారా!" అంది; నా మొహాన్ని తన వేపు తిప్పుకుని నా కళ్ళలోకి తిన్నగా చూస్తూ. నేనేమీ అనలేదు. ఆమె పేజీలన్నీ గబగబా తిప్పింది. ఒక ఫోటో దగ్గిర ఆగి అందులో వొక అమ్మాయిని చూపించి "ఈ అమ్మా యెవరు మేష్టారూ? చెప్పగల్రా!" అంది.

అది వొౌక కచేరీ ఫోటో. అందులో గాయకుడిని వెనగ్గా కూర్చున్న ఆ అమ్మాయి గాయకుడిని ఆరాధనగా చూస్తూ తంబురా పట్టోంది.

నాకు కవిత్వం వొచ్చేస్తుంది, ఆ అమ్మాయి గాయకుడివైపు చూస్తున్న పద్ధతికి. "చెప్తాను, చెప్పగలనని అభయమిస్తున్నాను" అన్నాను: నేను కూడా గాయకుడిని ఆరాధనగా చూస్తూ: కొంటెగా.

"అది సరే మేష్టారు. వుడ్ యు బిలీవ్– ఓసారి వరద రాజేశ్వర్రావు గారేమో: కృష్ణార్పణమస్తు అన్నారండి. వాట్ డజ్ హి మీన్ మేష్టారు?

"టు రివీల్ అర్ట్ అండ్ కన్సీల్ ది ఆర్టిస్ట్ ఈజ్ ఆర్ట్స్ ఎయిమ్." అన్నాను.

"కన్సీల్ వాట్?"

"కన్సీల్ ద ఆర్టిస్ట్!" అని ఆమె బుజంమీద చెయ్యేసి: రెండో చేత్తో పుస్తకం మూసి దూరంగా పడేశాను.

"అయితే మీకు చూపించవల్సిందే." అని లేచింది యామిని. హడావిడిగా లేవడంలో జారిన పైటను అలవాటులేని విధంగా సవరించుకుని అల్మైరా దగ్గిరకెళ్ళింది.

అల్మైరామీద ఆ బొమ్మ వుంది. లంబము – విలంబము – లేక – "ఐ లవ్ యు." ఆ బొమ్మ నాకు చూపించాలని యామినికి అదుర్దాగా వుంది. ఆ బొమ్మ అర్థంగాని నాకు ఆమె తెలియజేస్తే అంతా తెలియజేసినట్టే కదా.

అప్పుడు లంబము ఇంక విలంబంతో బాధ పడక్కర్లేదు........ ఐ లవ్ యు........

* * *

"ఐ లవ్ యు, యామినీ!" అన్నాను: తొందరపాటుకి కలిగిన పశ్చాత్తాపాన్ని సున్నితంగా మార్చుకుని ఆమెని లాలించే ధోరణిలో.

"థాంక్యు."

"మనం జాగ్రత్తగా కంట్రోల్డ్‌గా వుందాం. ఇలా ఇంకెప్పుడూ తొందర పడొద్దు. నువ్వు వర్రీ కాకు. చదువులైపోగానే మేరేజ్ చేసుకుందాం; ఓకే?" అన్నాను ఆమె వీపు నిమురుతూ.

ఒక్క జర్క్‌తో విడిపడింది యామిని. "మేరేజి?" అంది చాలా అసహ్యంతో చూస్తూ.

"హూ ఈజ్ బాదర్డ్ అఫ్ మారేజ్?.... దట్ టు విత్యు!....ఇమ్........






పాసిబుల్!!"

"ఐమ్ సారీ యామినీ. నువ్వన్నది నిజమే. నేను మ్యూజిక్‌లో పడి టైమ్ వేస్ట్‌చేస్తున్నాను.... ఇంక శ్రద్ధగా చదువుతాను. ఐ విల్ వర్క్ హార్డ్: ప్రామిస్! ఫస్ట్‌క్లాస్ తెచ్చుకుని జాబ్ సంపాదిస్తాను."

"జాబ్!........ లిట్రేచర్ ఎమ్మేతో ఏం జాబ్ వస్తుంది? ఎట్ ద మోస్ట్ యుడ్ బికమ్ ఎ లెక్చరర్: దట్సాల్!........ స్టాప్ డ్రీమింగ్, మిస్టర్ వర్సరాజూ! నా కిప్పుడిప్పుడే వొక హజ్‌బెండు అక్కర్లేదు. కావలసినప్పుడైనా, ఐ వుడ్ హావ్ ఎ డాక్టర్, ఎ జడ్జ్, ఎ ప్రొఫెసర్, ఎ బిజినెస్ మాగ్నెట్: ఎట్‌లీస్ట్ ఎన్ ఇంజినీర్ ఇఫ్ నాట్ ఎ మిలియనీర్!" మాట్లాడుతూనే చెదిరిపోయిన సిగ్గుల్ని జుట్టును హృదయాన్ని సర్దేసుకుంది. "హార్డ్ వర్క్ చేస్తావుట, హార్డ్ వర్క్!! హార్డ్‌వర్క్ ఈజ్ నో గుడ్ బాబా........ నిన్ను చూసి మమ్మీ నిన్ను పెట్ చేయడం చూసి నీ కేదో ఫైన్ ఫీలింగ్స్ వున్నాయనుకుని – ఐ టుక్ యు ఫర్ ఎ బాయ్‌ఫ్రెండ్. ఐమ్ సో సారీ మిస్టర్ వర్సరాజూ. లేచి వెళ్ళిపొండి. నా వేపలా చూడకండి: ప్లీజ్!"

నేను నిర్ఘాంతపడి నిల్చుంటే తనే బయటికి వెళ్ళిపోయింది; అద్దంలో మరోమాటు తన ఆకారం వేషం చూసుకుని.

యామిని మాటలు వింటే కలిగిన జుగుప్సలో మనసునిండా బురద అంటుకున్నట్టయిపోయింది. వేసిన పొరపాటడుగు వెనక్కి తీసుకోలేక: చేసిన తప్పుకి క్షమార్పణ చెబితే అందుకునేవాళ్ళు లేక నేను నిస్సహాయుడనై పోయాను.

పరుగెత్తుకొచ్చింది యామిని. "హరీ అప్ మిస్టర్ నర్సరాజు!........మమ్మీ వొచ్చేస్తోంది.... ప్లీజ్.... డోంట్ లుక్ సోమచ్ అప్‌సెట్!.... సరిగ్గా వుండండి మేష్టారూ.... ఇట్స్ ఆల్ నథింగ్ బట్ ఎ స్వీట్ అండ్ కాజువల్ ఇన్‌స్పిరేషన్!.... లైక్ పెయింటింగ్ ఎ పిక్చర్ ఆర్ స్ట్రెచింగ్ ఎ రాగ; దట్సాల్!.... ఏదో పోగొట్టుకున్నట్టు మొహం పెట్టకండి బాబూ మీకు పుణ్యం వుంటుంది."

తొందర తొందరగా మొహాన ఫ్లవర్‌తో పౌడర్ కొట్టుకుంది. డబ్బీలోంచి రెండు యాలక్కాయలు లవంగాలు తీసి-నోట్లో వేసుకుని అర్జంటుగా నమల సాగింది.

"మమ్మీ రాగానే మామూలుగా కూర్చోక; ప్లీజ్ సే సమ్‌తింగ్. లేకపోతే సస్పెక్ట్ చేస్తుంది. నాకు సీన్సంటే కిట్టదు!........ఓ మై గాడ్, వాట్టుడు విత్ దీజ్ రెచెడ్ రికార్డ్స్!"

హాల్లోకొచ్చి సోఫాలో కూర్చున్నాను.

అప్పటికే తెరిచున్న హాలు ద్వారంలోంచి పడమటి గాలిలా ఆకర్షణ వెదజల్లుకుంటూ వచ్చేరు మీనాక్షమ్మగారు.

"మాట్లాడు!" అన్నట్టు సంజ్ఞచేసింది, కిటికీ కర్టెన్‌లోంచి యామిని.

"నమస్కారమండీ. భలే చేశారే, ఆరుగంటలకి రమ్మని!........ మీ గురించి తొంభై నిముషాలు........ కాదు నైన్‌టీ ఇయర్స్ నించీ వెయిట్ చేస్తున్నాను!" జోకేసి నేనే నవ్వుకున్నాను. పేలవంగా వచ్చుంటుంది.

"రియల్లీ!" అన్నారు మీనాక్షమ్మగారు; తియ్యటి నవ్వు పారేసి. "ఐమ్ రియల్లీ సారీ.... జస్ట్ వన్‌మోర్ మినిట్........ సే వన్ మోర్ ఇయర్!" అని నవ్వుకుంటూ తన గదిలోకి వెళ్ళిపోయి తలుపేసుకున్నారు.

రికార్డు ప్లేయరు, స్పీకర్సు, రికార్డులు, కచేరీల ఫోటోల ఆల్బమ్, అన్నీ దొంతరపెట్టి ఒక్క చేతిమీద మోసుకొచ్చింది యామిని. హాల్లో ఆ మూల టేబిల్ మీద పెట్టేసి చిందరవందరగా సర్దింది. నేను తన గదిలో మంచంమీద మర్చిపోయిన రుమాలు ఆ టేబిల్ దగ్గిర ఒక కుర్చీవుంటే దాంట్లో పడేసింది. పరుగెత్తుకొని నా దగ్గిరకొచ్చి "థాంక్యూ ఎగెన్. యు డిడిట్ సో వెల్," అని నా బుగ్గ మీద చిన్న ముద్దుపెట్టి తనగదిలోకి పారిపోయింది.

ఏడున్నరకి గాను, గడియారం అరగంట కొట్టింది.

పడమటి గాలి ఇంకా వెచ్చగా వీస్తూనే వుంది. ఇది ఎప్పటికైనా అగుతుందా అని విసుగుపుట్టిస్తోంది.

— —



# కొయితి అప్పారావు
# ఫూలన్ దేవుడు

నా జీవితం ఎందుకిలా మారిపోయింది? నా బ్రతుకు నేను బ్రతుకుదామన్నా బ్రతకనీయని ఉద్యోగులు.... చెడుముద్రవేసి సంఘంలో చలామణీ కాకుండ చేశారు... ఆ రోజే అనుకుంటా ఆఖరురోజు నేను తృప్తిగా నవ్విన రోజు ఉగాదిరోజు పంతులమ్మగా రిచ్చిన ఉగాది పచ్చడి తిన్నరోజు— తీపి పులుపు వగరు చిరుచేదు.

అప్పుడే క్యారేజీలు ఎవరివి వారికిచ్చి తిరిగి ఖాళీ గంపతో వచ్చిన భార్య రంగమ్మను చూశాడు దేవుడు.

"చేసుకున్నది మొదలు ఏం సుఖపడింది? వాళ్ళు తినగా మిగిలిన దాంతో కడుపు నింపుకుని వస్తుంది. రాత్రిపూట అంతంత మాత్రం" అనుకుంటుండగా,

"పిల్ల కెట్టాగుందేటి?" అనడిగింది.

"జ్వరం కాల్చేస్తోంది. మాత్ర వేశాను సూదిమందు పడాలి."

"కొనుకోలేం—డాకటరికి దబ్బివ్వలేం—పెద్దాసుపత్రే గతి."

"రేపటిదాకా చూద్దాం — ఒళ్లంతా మంచినూనె రాయి."